క్లుప్తంగా

■ **బోధన్ డివిజన్‌లో భారీ వర్షం**
బోధన్: పలు మండలాల్లో శుక్రవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. రెంజల్ మండలంలో 76.2 మి.మీ, కోటగిరిలో 66.6 మి.మీ, బోధన్‌లో 73 మి.మీ, వర్నిలో 54 మి.మీ, మోస్రాలో 20.4 మి.మీ, ఎడపల్లిలో 60.6 మి.మీ, రుద్రూర్‌లో 60 మి.మీ, చందూర్‌లో 48.8 మి.మీ, పోతంగల్‌లో 63.0 మి.మీ వర్షపాతం నమోదైంది. రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరి, సాలూర వద్ద మంజీర నది, బోధన్ మండలం నాగన్‌పల్లి వద్ద పసుపు వాగు ప్రవహిస్తోంది.

■ **సైనికుల్లా పని చేయాలి**
నందిపేట్: కాంగ్రెస్ విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మహిపాల్ సూచించారు. అనంతరం మహిపాల్‌ను యువజన కాంగ్రెస్ నాయకులు అభినందించారు

■ **కేంద్రమంత్రిని అరెస్ట్ చేయడం అన్యాయం**
బాల్కొండ/మోర్తాడ్: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం గురువారం అకారణంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ముప్కాల్, ఏర్గట్లలో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. రాష్ట్రంలో రజకారుల పాలనను సీఎం కేసీఆర్ పాలన తలపిస్తోందని ఆరోపించారు.

■ **కేంద్రం బాధ్యత వహించాలి**
బోధన్: మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన సంఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కాంగ్రెస్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు మల్లేష్, నవీన్ డిమాండ్ చేశారు.

■ **ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
బోధన్: మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ కోరారు. ఎమ్మెల్యే శుక్రవారం మీడియాతో మాట్లాడగా, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌తో కలిసి చైర్‌పర్సన్ పలు వార్డుల్లో పర్యటించి స్థానికులకు సూచనలు చేశారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను ఖాళీ చేసి వెళ్లాలని సూచించారు. రోడ్డు కోసం రెంజల్ రైతులు చేపట్టిన ఆందోళనను విరమించాలని, పనులకు సోమవారంలోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.

■ **నీట మునిగిన పంట పొలాలు**
ఎడపల్లి: వర్షానికి పంట పొలాలు నీట మునిగాయి. అంబెం(వై) గ్రామంలో రామరతన్ కుంట నిండటంతో 80 ఎకరాల్లో వరి పంట పూర్తిగా నీట మునిగింది. పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

■ **పాలిటెక్నిక్‌లో 28న స్పాట్ అడ్మిషన్లు**
నందిపేట్: నందిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. వివరాలకు 8367490293, 9010222191 నంబర్లలో సంప్రదించాలన్నారు.

■ **ఓటరు జాబితా తయారీపై శిక్షణ**
మాక్లూర్: ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులపై బీఎల్‌వోలకు శిక్షణ ఇచ్చారు. డీఆర్‌డీఏ పీడీ సంజీవ్, ఎంఈవో రాజు గంగారెడ్డి, తహసీల్దార్ శంకర్ అవగాహన కల్పించారు.

■ **విశ్వరూప మహాసభకు తరలి రావాలి**
ఆర్మూర్‌టౌన్: హైదరబాద్‌లో ఆగస్టులో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభకు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసినపల్లి అశోక్ పిలుపునిచ్చారు.

■ **అవార్డు గ్రహీతలకు సన్మానం**
బోధన్: దళితరత్న అవార్డులు పొందిన గుంజరి నాగయ్య, భూమయ్య, సుధాకర్‌లను ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ సన్మానించారు. ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు విద్యాసాగర్, డప్పు చంద్రయ్యలు పాల్గొన్నారు

■ **ఫ్యాక్టరీ కోసం మిస్డ్‌కాల్ ఉద్యమం**
బోధన్: మూతపడ్డ బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలనే డిమాండ్‌తో మిస్డ్‌కాల్ ఉద్యమం చేపట్టినట్లు బీజేపీ నాయకుడు, న్యాయవాది అడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. 8447369369 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు.

■ **చెక్కుల పంపిణీ**
వర్ని(చందూర్): చందూర్‌కు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను సర్పంచ్ సాయిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పృథ్వంరం అశోక్, నాయకులు రామ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

■ **వర్షంలోనే రైతుల దీక్షలు**
రెంజల్: రోడ్డు కోసం చేపట్టిన దీక్షలను రైతులు వర్షంలోనూ కొనసాగించారు. బందల్ల రోడ్డు కోసం రైతులు 24 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. రైతులు కొండల్‌వాడీ శ్రీనివాస్, అమ్రాది వెంకటి, చుక్కరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

■ **దోషులను శిక్షించాలి**
నందిపేట్: మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళల పట్ల అనాగరికంగా ప్రవర్తించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంత నాయకులు డిమాండ్ చేస్తూ తహసీల్దార్ అనిల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, రాజలింగం, దేవన్న, సాయిరెడ్డి పాల్గొన్నారు

■ **పీఎస్ఎస్ఎంతో సంబంధం లేదు**
ఆర్మూర్‌టౌన్: టమాట యోగా పిరమిడ్ నిర్మిస్తామని డబ్బు వసూలు చేసిన మీనుగు స్వప్న, రణవీర్‌కు పీఎస్ఎస్ఎం, పీఎంసీతో ఎలాంటి సంబంధం లేదని పిరమిడ్ సేవదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు స్పష్టం చేశారు. నవనాథ సిద్ధుల గుట్టపై నిర్మిస్తున్న ధ్యాన పిరమిడ్ త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో పిరమిడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, నవనాథ సిద్ధేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం చైర్మన్ ఏనుగు తిరుమల గంగారాం, పిరమిడ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, న్యాయవాది సాయి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మృత్యు మలుపులు

- పలుమార్లు ప్రమాదాలు
- కన్పించని సూచిక బోర్డులు

డొంకేశ్వర్(ఆర్మూర్): మూల మలుపులు ప్రాణాలు తీస్తున్నాయ్. ఎదురుగా వచ్చే వాహనాలు కనించక పోవడంతో వాటిని తప్పించబోయి ప్రమాదాలకు గురవుతున్నారు. డొంకేశ్వర్ మండలంలో పలు గ్రామాలకు వెళ్లేందుకు పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రహదారులున్నాయి. అయితే,డొంకేశ్వర్ మండల కేంద్రానికి వెళ్లే రోడ్డులో మూల మలుపులు భయంకరంగా ఉన్నాయి. తొండాకూర్ శివారులో రెండు చోట్ల, అన్నారం, సిర్పూర్‌కు దారిలో రెండుచోట్ల, అలాగే నూత్‌పల్లి నుంచి నడ్కుడ రోడ్డులో నాలుగు చోట్ల, దత్తాపూర్, మారంపల్లి రోడ్డులో మూడు చోట్ల మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. క్రాసింగ్‌ల వద్ద చెట్లు ఉండడంతో కూడా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. కాగా, క్రాసింగ్‌ల వద్ద పరిమితికి మించి వేగంతో వెళ్లడం మూలంగా వాహనాలు ఢీకొంటున్నాయి. ఒక్కోసారి అదుపుతప్పుతున్నాయి. తద్వారా పెద్ద ప్రమాదాలు జరిగి కొంతమంది మరణించినట్లు మండల వాసులు పేర్కొంటున్నారు. తీవ్ర గాయాలై శాశ్వత అంగవైకల్యానికి గురైన వారు కూడా ఉన్నారని చెప్తున్నారు. కాగా, ఇటీవల మండలంలో అన్ని గ్రామాలకు కొత్త బీటీ రోడ్లు వేయడంతో క్రాసింగ్‌ల వద్ద వాహనాలు మరింత వేగంతో వెళ్తున్నాయి. ఐతే, రోడ్డును వేసిన అధికారులు ప్రమాదకర మూల మలుపుల వద్ద రేడియంతో కూడిన సూచిక,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. కానీ, మండలంలో అవి ఎక్కడా కనిపించడం లేదు. మూల మలుపుల వద్ద వాహనాల వేగానికి కళ్లెం వేసేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.


డొంకేశ్వర్ వద్ద మూల మలుపు


తొండాకూర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు

అధికారులు స్పందించాలి

డొంకేశ్వర్ మండల కేంద్రానికి వచ్చే రహదారుల్లో చాల చోట్ల ప్రమాదకర మూల మలుపులు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో చాట యాక్సిడెంట్లు జరిగాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్రాసింగ్‌లకు కొంచెం ముందుగా రేడియంతో సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.
– సుంకరి నాగరాజు, బీఎస్పీ నాయకుడు, డొంకేశ్వర్

ఏడాదిన్నరగా ఇన్‌చార్జిలతో పాలన

బాల్కొండ: మెండోరా మండల ఐకేపీ మహిళ సమాఖ్య ఏపీఎం పోస్టు ఏడాదిన్నరగా ఖాళీగా ఉంది. అప్పటి ఏపీఎంకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. మెండోరా మండలం కేంద్రంగా ఏర్పడినప్పటి నుంచి మండల సమాఖ్యలో సీసీగా విధులు నిర్వహిస్తున్న అధికారికే ఇంచార్జీ ఏపీఎంగా భాద్యతలను అప్పగించారు. అంతకు ముందు ఇక్కడ ఏపీఎంగా విధులుగా నిర్వహించిన అధికారి మండలంలోని వెల్కటూర్ గ్రామానికి చెందిన వీవోఏ రూ. 30 లక్షలు రుణాలను పక్కదారి పట్టించడంలో సదరు అధికారి పాత్ర ఉందని అధికారులు సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి ఇన్‌చార్జితోనే నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జి ఏపీఎంగా ఉన్న అధికారికి, వీవోఏలకు కొంత కాలంగా ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతుంది. వీవోలు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించగా అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు ఒకరు సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. దీంతో ముప్కాల్ మండల ఐకేపీ ఏపీఎంకు అదనపు భాధ్యతలు అప్పజెప్పారు. ఏపీఎంను నియామించడంతో పాటు ఏళ్ల తరబడి ఒకే చోట సీసీలుగా పని చేస్తున్న వారిని బదిలీ చేయాలని కోరుతున్నారు. జిల్లాలో ఏపీఎంల కొరతగా ఉండటం వల్ల సీసీకి ఇంచార్జీ భాధ్యతలు అప్పగించినట్లు నిజామాబాద్ ఏపీడీ మధుసూధన్ తెలిపారు. ముప్కాల్ ఏపీఎంకు అదనపు భాధ్యతలు తీసుకోవాలని సూచించాం అని పేర్కొన్నారు.


మెండోరాలోని ఐకేపీ కార్యాలయం

రోడ్లపై ఏర్పడ్డ గుంతలు పూడ్చాలి

రుద్రూర్: రోడ్లపై ఏర్పడ్డ గుంతలు పూడ్చాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. బోధన్, రుద్రూర్ రహదారిపై గుంతలు పడి రోడ్డు అధ్వానంగా తయారైందని పేర్కొన్నారు. రోడ్డు తమ పరిధిలోకి రాదని ఆర్అండ్‌బీ ఏఈ సమాధానం ఇవ్వడంతో జెడ్పీటీసీ గంగారాం జోక్యం చేసుకుని నేషనల్ హైవే ఈఈకి సమస్యను వివరించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ అక్కపల్లి సుజాత అధ్యక్షతన నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో మూత్ర శాలలు, మరుగుదొడ్లు లేనందున విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స మస్యను పరిష్కరించాలని సభ్యులు కోరారు. సిద్దాపూర్ పాఠశాలకు మరొక టీచర్‌ను నియమించాలని సర్పంచ్ లక్ష్మణ్ కోరా రు. మంజూరైన పనులు వెంటనే ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ ఏఈ పవన్ సూచించారు. వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, తహసీల్దార్ ముజీ బ్, ఎంపీడీవో బాల గంగాధర్, ఎంఈవో శాంతకు మారి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెడ్పీటీసీ గంగారాం

నేరస్తులు తప్పించుకోకుండా విచారణ చేయాలి



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా జడ్జి సునీత కుంచాల

ఖలీల్‌వాడి: నేరం చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకునే వీలులేకుండా నేర విచారణ జరగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. నగరంలోని జీజీహెచ్‌లో శుక్రవారం పోక్సో చట్టంపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాలలపై లైంగిక దాడులు జరిగిన సందర్భంలో వారి మెడికల్ సాక్ష్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కన్విక్షన్ రేటు పెరిగితే నేరాలు తగ్గుముఖం పడతాయని అన్నారు. పోక్సో చట్టంపై విస్తృత అవగాహన కోసం జిల్లాలో లఘు చిత్రం చిత్రీకరణ జరుపుకుంటున్నదని వివరించారు. ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున పోక్సో కేసుల నేర విచారణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విచారణ పూర్తి చేస్తామన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సలహాదారు సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

‘ఎన్నికల్లో ఎమ్మెల్యేను ఓడిస్తాం’

నందిపేట్: వచ్చే ఎన్నికల్లో ఆర్మూర్‌లో బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని చిత్తుగా ఓడిస్తామని యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. నందిపేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ మాట్లాడుతూ ఆర్మూర్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తే ఓడిస్తామని బీఆర్ఎస్ నాయకులు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో సామాన్య కాంగ్రెస్ కార్యకర్తపై కూడా గెలవలేరని జోస్యం చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా అవినీతి అక్రమాలు, భూ కబ్జాలతో కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నిఖిల్, గుండు హరీష్, పిరాజీ నాగరాజ్, నవీన్, ఎర్రం అజయ్, కిరణ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు

సేవలు అభినందనీయం



రుద్రూర్: రుద్రూర్ ఎస్సైగా విధులు నిర్వర్తించి సీఐగా పదోన్నతిపై వెళ్తున్న రవీందర్, బదిలీపై వెళ్తున్న సీఐ జాన్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలు అభినందనీయం అని మండల ప్రజాప్రతినిధులు కొనియడారు. రుద్రూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుజాత నాగేందర్, జెడ్పీటీసీ నరోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో బాల గంగాధర్, విండో మాజీ చైర్మెన్ పత్తిరాము, రైతుబంధు అధ్యక్షుడు తోట సంగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పత్తి లక్ష్మణ్, బాల్‌రాజ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



వేల్పూర్: మండలంలోని పడగల్, మెండోరా మండలం సావెల్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు కార్యకర్తలు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎవరెన్ని మాటలు చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం అన్నారు. కార్యక్రమంలో పడగల్ సర్పంచ్ ద్యావతి రాజ్‌కుమార్, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, పడగల్, సావెల్ ఎంపీటీసీలు శ్యాంరావు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేయాలి



రెంజల్: హైదరాబాద్‌లో వచ్చే నెలలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్‌చార్జి మురళీకృష్ణ కోరారు. శుక్రవారం నీలా, కళ్యాపూర్, సాటాపూర్ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునే వరకు మంద క్రిష్ణ మాదిగా అధ్వర్యంలో రాజీలేని పోరాటం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి భూమయ్య, పోశెట్టి, మోహన్, మారుతి, గంగాధర్, నరేష్, శివ, నాగరాజు పాల్గొన్నారు.



పెద్దవాగుకు జలకళ

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్ద వాగుకు జల కళ వచ్చింది. పెద్దవాగు ప్రవాహంతో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కూడ విస్తారంగా వర్షాలు కురిశాయి. – బాల్కొండ

సమస్యలు పరిష్కరించాలి

బాల్కొండ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్లు వేల్పూర్ మండల కేంద్రంలో తన నివాసంలో వినతి ప్రతం అందజేశారు. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న సరైన గుర్తింపు లేదన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించి మంత్రి సీఎం కేసీఆర్ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటారని తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఏలు అనిల్, మహేశ్, శ్రీహరి. భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.


వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

నిధులు మంజూరు
వేల్పూర్: బాల్కొండ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధుల మంజూరు ఉత్తర్వులను మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం వేల్పూర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ముప్కాల్, ఏర్గట్ల, భీమ్‌గల్, వేల్పూర్‌మండలాలలోని కుల సంఘాల భవనాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, కల్యాణ మండపాలు, పచ్చలనడ్కుడ పెద్దచెరువు ఫీడర్‌చానల్ మరమ్మతు, మహిళాసంఘ భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం 1.50 కోట్లు మంజూరు చేసింది.

చెరుకు మద్దతు ధరను సవరించాలి

బోధన్: కేంద్ర ప్రభుత్వం చెరుకు పంటకు ప్రకటించిన మద్దతు ధరను సవరించి, టన్నుకు రూ. 5 వేల ధర ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రతినిధుల బృందం డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్రం చెరుకు టన్నుకు రూ.100 మద్దతు ధర పెంచిందన్నారు. పెరిగిన పంట సాగు వ్యయం వల్ల రైతులు గిట్టుబాటు ధర అందక రైతులు నష్టాలకు గురి అవుతున్నారని తెలిపారు.ఈ మేరకు శుక్రవారం పట్టణ కేంద్రంలోని చెరుకు అభివృద్ధి మండలి కార్యాలయంలో ఉద్యోగులకు నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చెరుకు క్రషింగ్ క్రమంలో వచ్చే ఉప ఉత్పత్తుల వల్ల వచ్చే లాభాల్లో రైతులకు వాటా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. బోధన్ ఎన్‌డీఎస్ఎల్, సారంగపూర్ కో ఆపరేటివ్ షుగర్‌ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధరప్పా, వెంకటేష్, ప్రతినిధులు గంగామణి, నాగలక్ష్మి, శంకర్‌గౌడ్,యేశాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


చెరుకు అభివృద్ధి మండలి ఉద్యోగులకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం ప్రతినిధులు

బాధ్యతల స్వీకరణ..

బోధన్ ఆర్డీవో..

బోధన్: బోధన్ ఆర్డీవోగా బి.రాజాగౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన బాన్సువాడ ఆర్డీవోగా పని చేశారు. ఆర్డీవో కార్యాలయ ఏవో ముంతాజుద్దీన్, తహసీల్దార్ వరప్రసాద్, ఆర్ఐలు వరుణ్, ప్రభాకర్, పలువురు ఉద్యోగులు ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన ఆర్డీవో రాజేశ్వర్ జగిత్యాల జిల్లా కోరుట్లకు బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే.

కోటగిరి ఎస్సై..

రుద్రూర్: కోటగిరి ఎస్సైగా జి. సందీప్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

మోర్తాడ్ ఎస్సై..

మోర్తాడ్: మోర్తాడ్ ఎస్సైగా అనిల్ రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాలని కోరారు.

రెంజల్ ఎస్సై..

రెంజల్: వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఉదయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున నదీ పరివాహక గ్రామాల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలడానికి సిద్ధంగా ఉన్న పాత ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కరెంట్ తీగలు వేలాడకుండా ముందు జాగ్రత్తలు తీసుకునాలన్నారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

పెర్కిట్(ఆర్మూర్): సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం గ్రామ పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య శివాజీ, సీఐటీయూ మండల కార్యదర్శి కుతాడి ఎల్లయ్య డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మెచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి వారు శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, గంగారాం, పుష్ప, గంగామణి, నల్లన్న, పోసాని తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: గ్రామ పంచాయతీ కార్మికులు వర్షంలో తడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మచ్కూరి అశోక్, శానం శ్రీకాంత్, నారోజీ లచ్చన్న, రాజు, మోహన్, శంకర్, నాగయ్య, నీలవ్వ, లింగవ్వ, సాయవ్వ, సతీష్ కుమార్, శివకుమార్, సాయిలు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే ఇదేనా?



పెర్కిట్(ఆర్మూర్): బంగారు తెలంగాణ చేస్తామని చెబుతున్న పాలకులు ఆర్మూర్‌లో అధ్వానంగా ఉన్న రోడ్లు కన్పించవా అని బీజేపీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, పట్టణ అధ్యక్షుడు జెస్సు అనిల్ ప్రశ్నించారు. పెర్కిట్ ఎంజే ఆస్పత్రి సమీపంలో గుంతలమయంగా ఉన్న రోడ్లను బీజేపీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. అభివృద్ధి అంటే ఇదేనా అని ఎద్దేవా చేశారు. చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడిగా మారుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, నాయకులు పల్లె శ్రీనివాస్, పులి యుగందర్, తిరుపతి నాయక్, కేలోత్ పీర్‌సింగ్, ఉదయ్ గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

సినిమాలు — తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	హిడింబ – 11.00, 4.40, 10.20 హత్య (తెలుగు) – 1.55, 7.35
స్క్రీన్-2 –	బేబి (తెలుగు) – 11.45, 3.15, 6.45, 10.15
స్క్రీన్-3 –	ఓపెన్‌హ్యామర్ (ఇంగ్లీష్) – 10.00, 2.00, 6.00, 10.00
స్క్రీన్-4 –	హర్ చాప్టర్ (తెలుగు) – 1.15, సామజవరగమన – 3.40 ఫొటో స్టూడియో – 6.40 మిషన్ ఇంపాజిబుల్ – 9.30